## 1985 రక్తాక్షి సంక్రాంతి కథల పోటీలో కన్సొలేషన్ బహుమతి రు. 116/-లు పొందిన కథ

**ఆ** క్షణాన పైనుంచి ఆకాశం కిందికి దిగిరాలేదు వాళ్ళని ఆదుకోవడానికి. భూదేవి మాత్రం రెండు చేతులా దగ్గరికి లాక్కుని తనలోకి ఇముడ్చుకుంది ఇద్దరిని. ఇంత ఘోరం ఏనాడైనా జరుగుతుందని వాళ్ళు కలనైనా అనుకోలేదు.

ఒక్కమాటుగా అడివిలో నిప్పు పడ్డట్టయింది.

చరచరా అడివిలోపలికి పాక్కుంటూపోతున్న మంటల అలలు, వాటి క్రౌర్యానికి తట్టుకోలేక ఫెళఫెళా విరుచుకు పడుతున్న పెద్దపెద్ద చెట్లు, చెక్కిళ్ళమీది కన్నీటి చుక్కల్లా కొమ్మలు కొమ్మలుగా కూలిపోతున్న వృక్షాలు..పోశాలు కళ్ళముందు భయంకరంగా కనిపించాయి.

వికృతంగా వికటాట్టహాసాలు చేస్తూ రాక్షసుడిలా చెట్టు చెట్టునూ పుట్ట పుట్టనూ రాసుకుంటూ విసురుగా వెళ్ళిపోతున్న అగ్ని ప్రళయ నృత్యం చేస్తున్నట్టు అనిపించింది.

"మాకేంవెల్తి బావూ(....పైన ఆకసం. కింద భూదేవి..మాకేం కొదువ బాబూ.." అంటూ ఎక్కడాలేని సంతోషాన్ని కళ్ళల్లో నింపుకుని గూడెం బతుకుల ఆనందాన్ని విప్పిచెప్పడానికి ముచ్చటపడుతు పరుగెత్తుకుంటూ వచ్చే సంకటయ్య కూడా ఈ అంతులేని దుఃఖాన్నించి తప్పించుకోలేకపోయాడు.

ఏం చెప్పడానికి అతనికి నోరు పెగలడం లేదు. నాలుక చచ్చు పడిపోయింది. గొంతు పూడిపోయిందా, ఉన్నట్టుండి మూగివాడై పోయేడా అన్నట్టుగా వుంది సంకటయ్య పరిస్థితి. పొద్దు వాలేసరికి గూడెం నిండా తానై. గూడు గూడునూ గువ్వగువ్వనీ పలకరించుకుంటూపోయే సంకటయ్య కాళ్ళ సత్తువ జారిపోయినట్టూ, శాశ్వతంగా అలసిపోయినట్టూ గుడిసెదాటి బయటికి నడవలేకపోతున్నాడు. కొత్త పొద్దువాలితేనే ఒక యుగం వృథాగా గడిచిపోయినంతగా దిగులుపడే సంకటయ్య పొద్దుపొడిచి ఆకాశం మీద కుంకుమ కమ్ముకునే దాకా గూడు దాటి రావడమే లేదు.

జరిగిన వాటికన్నా, జరిగిన దానికి దారపడుతున్న దుఃఖానికి కుమిలిపోతూంది పోశాలు. ఏనాడూ ఎవరూ దాపని ఇంత మాటన్న పాపాన పోలేదు. ఇవ్వాల్టి రోజున తను ఒక పెద్ద అరిష్టాన్ని మోసుకువచ్చి వారి భుజమ్మీద కొండలా మోపింది. దేవుడు తన్ని నరికి పాతరేసినా పోతుందా ఈ పాపం?

గూడెం అంతా అల్లకల్లోలం. ఎటు చూసినా పిల్లల భయం, కేకలు, ఆర్తనాదాలు. ఒకళ్ళనొకళ్ళుతోసుకుంటూ కేకలేసుకుంటూ ఆనాడు అడవిలోకి పరిగెత్తుతున్న నిస్సహాయుల అడుగులు చెవుల్లో హోరుమంటున్నాయి. గూడెమంతా మత్తునిద్రలో తూలుతున్నట్లు ఒక పల్లకాడులా తయారైంది.

దారి సంకటయ్య పలకరింపులతోపాటు అడవితల్లి దయ కూడా లేకపోయింది. అడివితల్లి ఒడిలో రేలపాటల హోరులో దేవినిండాపనితో కలకలలాడవలసిన గూడెం శవంలాగా వుండిపోయింది.

పోశాలు ఒక్కర్తేకాదు, ఊరుఊరంతా సంకటయ్యకవలికకోసం ఎదురుచూస్తూంది. సంకటయ్యకు పొద్దునిలిచిపోయినట్టే వుంది ఒక పగలు పడుతున్నదనీ, చీకటిపడుతున్నదనీ, మళ్ళా పగలు పడుతున్నదనే ధ్యాసే లేదు అతనికి. అతని కంటికి కాలిపోతున్న అడివే కనిపిస్తోంది. అతనికేకాదు, గూడెంలో ప్రతిఒక్కరికీ కంట్లోనూ ఒక అడివి కదులుతోంది.

కళ్ళు తెరుస్తాడు. భగభగ మండి మసైపోతున్న అడివితల్లి. చేతులూ కాళ్ళూ తెగి తునిపడిపోయే అడివి పచ్చపచ్చగా నవనవలాడుతున్న ఆకులను కొమ్మలను ఒక్కవేటుతో కాల్చిపారేస్తున్న మంటలు. మంటల్లోంచి దారీతెన్నూ వెతుక్కుంటూ కాళ్ళు చాపిన దారుల్లో తలోదిక్కూ పరుగెత్తుతున్న గూడెం మనుషులు....!

రేపు తెల్లార్తది, ఏదో ఒకనాడు ఇట్లా అడివి అంటుకు పోతది. జనం చెల్లాచెదరై పోతారు. ఆకుల్లాగా వణికి వణికి భయంతో చచ్చిపోతారు!" ఏమన్నాయం సేసాం తల్లీ. ఏం అన్నెయం సేసినం. కడుపారా రక్తం తాపిస్తున్నాం. నెత్తుల్లో ముంచితేలుత్తున్నాం.

ఏనాడైనా నిన్ను మరిచి నీకు దూరంగా మసిల్తిమా? ఎందుకు పగ పట్టినవు తల్లీ. నీ దయ లేంది మా బతుకెట్టా గడిచేను తల్లీ" అంటూ నోటమాటరాక లోలోపలే అడివి దేవరకు మొరపెట్టుకుంది గూడెం అంతా.

రెప్ప వాల్చి తెరిచేలోగా అంతా జరిగిపోయింది.

కష్టాలకూ కన్నీళ్ళకూ ఏనాడూ ఆ బతుకులు దూరంగా వుండలేదు. అప్పుడప్పుడు కష్టాల కడగండ్లు అనుభవిస్తూనే వుంది. ఆ అమాయక ప్రజల ముఖాలపై అవి ఏనాడూ వెయ్యి ప్రశ్నలుగా వెయ్యి సందేహాలుగా విషాదంగా రూపు దాల్చలేదు. రోగాలొస్తాయి. మూడేళ్ళ పిల్లలకు నూరేళ్ళు నిండిపోతాయి. దేవుడు అక్కడిదాకే రాసి పెట్టేడని సరిపెట్టుకుని కాసిని కన్నీళ్ళు కార్చి తాగి మరిచిపోడానికి ప్రయత్నిస్తారు; ఏ ఏడాదైనా పంట రాకపోవచ్చు. చింతచెట్టు ఒక్కకాయైనా ఇవ్వ



పరిచయం

పుట్టిన తేదీ: 22-2-1964

తండ్రి: షంసుద్దీన్. తల్లంపాడు ఉన్నత పాఠశాలలో టీచర్

కథా రచయితగా రుధిరోద్గారి సంవత్సరంలో ఆంధ్రజ్యోతి వారపత్రిక నన్ను పరిచయం చేసింది. ఆంధ్రజ్యోతి దినపత్రికలో సబ్-ఎడిటర్ గా పనిచేస్తున్నాను.

—అఫ్సర్



అఫ్సర్

కుండా ఎండిపోవచ్చు. విప్పపువ్వు మొగ్గలోనే కాలిపోవచ్చు. 'అడివి సర్కారోళ్ళు' చెవి మెలిపెట్టి బొడ్డులోంచి ఉన్నదంతా లాక్కుపోవచ్చు. లోకం చూడక ముందే కడుపులో పిల్లలు కడుపులోనే భగమంతుడు పెరుక్కుపోవచ్చు. ఈ బాధలన్నిటికీ అలవాటుపడిపోయారు వాళ్ళు. వీటికి కళ్ళు చెమర్చడం మానుకుంటున్నాయి కూడా.

కానీ మొన్న జరిగింది. అలాంటిదొకటి జరుగుతుందని అనుకోనైనా అనుకోనిది జరిగిపోయింది మొన్నంటే మొన్న. ఇంకా తెల్లవారనైనా లేదు. నిండా తెల్లారేలోగా ఇద్దరి శవాలు గూడెం నడిబొడ్డున నెత్తుటి మడుగుల్లో తేలాయి. ఆ రెండు శవాలు జారిపోతున్న భవిష్యత్తుకు సంకేతాల్లా వున్నాయి. గూడెమ్మీద రానున్న అరిష్టానికి దేవర హెచ్చరిక పంపినట్టుగా వున్నాయి.

గూడెం మనుషుల కళ్ళల్లో ఇంకా ఆ నెత్తుటిమడుగు ఆరిపోలేదు. ఎటుచూసినా ఆ నెత్తుటి చుక్కలే. పక్కనించి వెళ్ళే మనిషి కళ్ళల్లో. మనిషి వొంట్లో. చేతుల మీదా. బయటకొస్తే నేలమీదా. పైకిచూస్తే ఆకాశం మీదా ఎక్కడ చూస్తే అక్కడ ఆ నెత్తుటి చుక్కలే.... మనిషికి పుట్టిన నాడెవడైనా దానికి చలించకుండా వుండగలడా? బుద్ధెరిగినప్ప[illegible] ఎవడేనా ఇసుమంటి ఘోరం చూ[illegible]వాకివాళ్ళు ఆ నెత్తురు, ఆ మెలికలు తి[illegible]... మొదలు నరికిన చెట్టులా ఒకో మనిషీ పడిపోవడం రెక్కలు తెగిన పక్షిలా గిలగిలా తన్నుకోవడం....!

ఆ నెత్తుటి చుక్కలు...

"ఆ నెత్తుటి చుక్కలే భవిష్యత్తును గురించి ఆలోచించవలసిన అవసరాన్ని

కొత్తగా కల్పించాయి. ఆ నెత్తుటిచుక్కలే ఎన్నడూ మొలకెత్తని సందేహాలకు పుట్టుకనిచ్చాయి. ప్రశ్నలు నాలుకలు చాచి నిల్చున్నాయి. కళ్ళుమూస్తే ఆ నెత్తుటి చుక్కలు. కళ్ళు తెరిస్తే ఆ నెత్తుటి చుక్కలు... పోశమ్మా! ఎంత అరిష్టం మోసుకువచ్చావు? గూడెం కళ్ళల్లో నిప్పులు కూడెట్టినవు గదా" అని దేవర కళ్ళెదుట నిలబడి ప్రశ్నిస్తున్నట్టు కుళ్ళి కుసిల్లి పోతూంది పోశమ్మ.

"సూడవే. సూడు. నువ్వే పెంచినవా పిల్లల్ని. నీకేవున్నరా పిల్లలు. ఒక్కణ్ణి కట్టడి సేయలేకపోయినవు. ఎందుకీ బతుకు నట్టేట్లో ముంచనా" అంటూ ఆవేశంగా మీదిమీదికి వురుకొస్తున్న వరదయ్య మరో వైపు కనిపిస్తాడు. అటు సంకటయ్య.... ఇటు దేవర....మరొకవేపు వరదయ్య.... గూడెం....రేపు....!

ఇప్పటికీ ఆ తెల్లారు ఝామున జరిగిన ఘోరం కళ్ళల్లోనే కదులుతున్నది. ఉన్నట్టుండి భయంతో వణికిపోతది. మంచం మీంచి లేచి ఎక్కడికో దూరంగా వెళ్ళిపోవాలనుకుంటది. ఘోరం జరిగిన వెంటనే స్పృహతప్పి పడిపోయింది. అప్పటి నుంచి ఆ కుక్కిమంచానికి అంటుకుని వుండిపోయింది. కొండవైద్యం కూడా ఆమెని మళ్ళీ మనిషినిచేయలేకపోయింది. ఆ దెబ్బకి బతకడమే కనాకష్టం. ఆ కాస్త మూలుగుతూ వున్నదీ అంటే అదీ ఆ వైద్యం మహిమే. ఇంత జరిగినా చివరి చూపుకైనా కొడుకు రాకపోడన్న ఆశ కళ్ళల్లో క్షీణంగా మెరుస్తోంది.

బిడ్డ ఎక్కడో ఏదో అయిపోయాడన్న బాధకంటే తన బిడ్డమూలంగా గూడానికి నిద్రాహారాలు కరువయ్యాయన్న మాటే ఆమె గుండెల్ని కోసేస్తున్నది. తనని

## శబ్ద చర్చ

శిష్యుడు : గురూ : అర్థము అనాలా? అర్ధము అనాలా? రెండింటికీ తేడా యేమిటి?

గురువు : ఇవి రెండూ వేరు వేరు శబ్దాలు. అర్థము అంటే "డబ్బు" "ఆశ" అని. అర్ధము అంటే "సగము" "మధ్య" అని అర్థాలు చెప్పారు పెద్దలు.

కంటికి రెప్పలా కన్నబిడ్డలా చూసుకునే సంకటయ్య గుడిసె దాటి బయటికి రావడం లేదని. లోలోపలే కుమిలి కుమిలి పోతున్నాడని తెలిసి ఆమెకు మరీ దిగులు పట్టుకుంది.

"ఏం పాపం సేసిన! నేనేం పాపం జేసిన? నన్నెందుకిట్లా వేధిస్తుండవ్" నుదుటి మీద పిడికళ్ళతో కసిదీరా బాదుకొంటుంది.

"ఎందుకిట్లా కుమిలిపోతవ్? దయిర్నం తెచ్చుకో. పద్దోడెప్పుడూ సెడ్డోడు కాదు. అడివి దేవర దయ సూడాలమ్మ. గుండె సెదరవాక" అని ధైర్యం చెబుతుంది కనకాలు. పోశాలు మంచం పట్టినప్పటి్నంచీ దాని బాగోగులన్నీ కనకాలే చూసుకొంటోంది.

"ఎందుకే నన్నిట్లా మోసం జేశవ్? ఆ దొర ఏం సేసింకనే? అన్నెం పున్నెం ఎరగడు గదనె. నా మూలాన్న కష్టాలు తెచ్చి పెడతండేమే" అని నిట్టూర్చింది పోశాలు.

"మడిసి సేసిన పాపం కాదే ఇది. ఏల్పుల దేవరకి గూడెమ్మీద కోవం వొచ్చింది" మళ్ళీ పోశాలు భుజం తట్టి నెత్తి సవరిస్తూ కూర్చుంది కనకాలు.


"మడిసి సేస్తుండ పాపాలకి దేవరిట్టా శిక్ష సండు" అంది పోశాలు.

కొడుకు చేస్తున్న పాపాలకే ఈ శిక్ష. తనకే కాదు. ఊరు వూరంతకీ. వయసొచ్చిన కొడుకు ఉప్పుగల్లుపాటి సంపాదనకైనా కొరగాకుండా పోయాడు. ఏ జన్మలో ఏ పాపం చేసిందో తన కడుపున వీడు పుండై మసలుతున్నాడు.

రెండేళ్ళుగా పిచ్చిపట్టిన వాడికిమల్లే అటు ఇంటికీ, ఇటు గూడానికీ కాకుండా పోయాడు. గుడిసెలో ఏనాడు పొయ్యిలో నిప్పు రాజేసింది లేదు. వయసు మీద వర్ధ తల్లిని దానిదారిన దాన్ని వదిలేసి దేశాలు పట్టిపోయాడు. తల్లి బతికే వుందా లేదా అనే ధ్యాసే లేదు వాడికి. వాడు వెళ్ళినప్పట్నించీ తను మంచం దిగలేదు. ఎక్కిన రోగం అక్కడే పీఠమేసుకు కూర్చుండిపోయింది. కాళ్ళూ, చేతుల్లో సత్తువ చచ్చిపోయింది. పై చర్మం ముడతలు పడిపోయింది. కళ్ళల్లో చూపు తప్పిపోయింది. ఏదో బిచ్చం పెట్టినట్లు పూటకింత పెట్టి పోషిస్తోంది. గూడెం కడుపు నింపుతున్నదే కాని ఏకోశానా దానికింత సంతోషం లేదు. చెట్టులా ఎదిగి చేతికి కాకుండా పోయిన కొడుకు మాటి మాటికీ కళ్ళల్లోనే తిరుగుతున్నాడు.

నిజం చెప్పాలి. అదే నాడు సుఖంగా ఉండింది కనుక. పుట్టింది మొదలు దానికి కష్టాలే రాసిపెట్టాడు దేవర. తనను ముందు పుట్టించి తనకోసమే అన్ని కష్టాలు పుట్టించేడా దేవర. అయ్య గుడిసె వాకిట్లో గుంజ పాతిన మర్నాడే కన్ను మూశాడు. (పెళ్ళిడుకొచ్చిన పిల్ల ఒకటి ఇంట్లో వుందని చెప్పడానికి గుర్తుగా గుడిసెముందు గుంజపాతడం దేవర ఆజ్ఞ) తనవొంట్లో కొత్తరక్తం పారుతున్నదప్పుడు. తండ్రి మరణం ఆరకముందే అదనుచూసి తనని లొంగదీసుకున్నాడు సుంకు. ఊళ్ళో, వాడికి మహ చెడ్డ పేరుంది. కాని తను వాడి స్వంతమై పోయింది. పెద్దల మాట లేకుండా గీత దాటినందుకు తప్పుకట్టి తనని పూర్తిగా వుంచుకున్నాడు. "తప్పు" డబ్బుతో తాగి తందనాలాడింది గూడెం ఆ రాత్రంతా.

సుంకు బిడ్డ తన కడుపులో పడ్డాడు. కడుపులో బిడ్డ పెరుగుతున్నాడు. పని వెతు



క్కుంటూ పట్నంవెళ్ళిన సుంకు జాడలేడు. కొంతకాలం ఆశగా ఎదురు చూసింది పోశాలు.

“ఇంకేం వెతుక్కుంటావే, వాడక్కడ దేనిపరమై పోయాడో” అన్నది ఊరు ఊరంతా.

పూటుగా తాగి తందనాలాడిన ఆ రాత్రిని పూర్తిగా మరిచిపోయింది గూడెం. తన కడుపులో పెరుగుతున్నది బిడ్డకాదన్నట్టూ. గూడాన్ని తగలెట్టే పాపమన్నట్టూ తనంటే ఒక నీచమైనచూపు ఏర్పడింది గూడెంలో. తను ఎదురొస్తే అపశకునం. పెళ్ళి పెటాకుల్లో తను కనిపించడం అరిష్టం. చివరికి భర్త వస్తాడనే నమ్మకం మిగల్లేదు. బిడ్డ కళ్ళల్లోనే కలలు వెతుక్కుంటూ వాణ్ని పెంచింది.

తను ముళ్ళ బాధలు అనుభవిస్తూ వాడి కోసం పూలు పరిచింది. తనలాంటి ఆడ వాళ్ళు గూడెంలో ఎందరున్నారో లెక్కలేదు. వాళ్ళ పిల్లల్లా గాలికి పెరగనివ్వలేదు తన కొడుకుని. హుందాగా పెంచింది వాణ్ణి. వాడు కాస్త మత్తుగా వుంటేనే ఎంతో కుమిలిపోయేది. కొండ వైద్యం అని. తెల్ల వైద్యం అని తిరగని చోటంటూ వుండేది కాదు. కాస్త నలతగా వుందంటే రాత్రనకా పగలనకా నిద్రాహారాలు మాని

## తరంగాలు

ద్వేషముండెనేని తీవ్రమై రగులనీ
ప్రేమలేదటన్న బెంగలేదు
తలచి తలచి నన్ను తలచు చుండుటె
చాలు
వలచినంత బ్రతుకవలసినంత.

—కొత్తపల్లి
సత్యశ్రీమన్నారాయణ

వాణ్ణి చూసుకుంటూ కూర్చునేది!

గూడెం పిల్లలు వాణ్ని దగ్గరికి రానిచ్చే వాళ్ళు కాదు. వాడు దగ్గరికొస్తున్నాడంటే తల్లిదండ్రులు తమ పిల్లలను బలవంతాన లాక్కెళ్ళిపోయేవారు. తల్లి పనిలోకెళ్తే, వాడొక్కడూ బళ్ళోకెళ్ళి అక్షరాలు దిద్దించుకునేవాడు. బళ్ళో కూడా ఎంతో కాలం చదవలేకపోయాడు. చివరికి ఒక్కడూ గూడెంలో పడివుండేవాడు. ఆరేళ్ళొచ్చాక వాణ్ని పనిలోపెట్టింది పోశాలు.

పనిచురుగ్గా చేసేవాడే కాని ఎక్కువ సేపు చేయలేకపోయేవాడు. వాడు పనిచేయడమే దానికిష్టం వుండేది కాదు. ఇంటికాడుంటే ఏం తోచదని పనికి తేవడమేగాని వాడి బతుకు కూలినాలిలో గడిచి పోవాలనే తలపు లేదు దానికి. వాణ్ని కొండకొమ్మన నిలిపి గూడెం ప్రజలు పూజలు చేసేంత గొప్పవాణ్ని చేయాలనుకుంది. లోపల్లోపల గూడెం మీద వున్న ప్రతీకారం ఎక్కడ్నుంచో మాటిమాటికీ ఉసిగొల్పేది ఆవేశాన్ని.

కాని కొండకొమ్మన నిలిపి పూజలు చేయడం కాదు. వాణ్ని కనిపిస్తే ముక్కలు ముక్కలుగా నరికి వేయాలని చూస్తూ కూర్చుంది. గూడెం వాడు అందరికళ్ళల్లో నిప్పులు కురిపించి వెళ్ళిపోయేడు. వాడి కోసం ఇక్కడ నెత్తుటేరులు పారుతున్నాయి.


అన్ని కాదని రక్తం పంచిపెంచిన తల్లినే కాదని వాడెటో వెళ్ళిపోయాడు. వెళ్ళి నోడు తిన్నగా వెళ్ళక ఊరికి ఉపద్రవం తెచ్చిపెట్టాడు. ఇవ్వాళ వాడికోసం బాకీవాళ్ళ మనుషుల్ని పిట్టల్లా కాల్చిపారేశారు. నెత్తుటి మడుగుల్లో ముంచారు. గూడాన్నంతా చిందర వందర చేశారు.

మంగళవారం పండగరోజు ప్రతీ ఏడాది


విద్యుచ్ఛక్తి సరఫరాకు తగిన సాధనము

ఏవన్‌ప్లాస్ట్®

రిజిడ్ పి.వి.సి.
కాండ్యూయట్ పైపులు.
16 మి.మి నుండి
63 మి.మి. వరకు లభిస్తాయ.



ఏ వన్ ఇండస్ట్రీస్

IS : 2509

MAP/A1/4484 TEL

37/1 యూనిటి బిల్డింగ్స్ బెంగళూరు 560002 ఫోన్: 225283/224801

## కాలమ్ దాటిన కథ

బ్రాహ్మణుల్లో ఎలా వుంటుందో తెలియదు గాని మాలో తద్ది పండుగ అంటె ఎక్కడలేని తమకం. నా కాపడే పెండ్లి అయింది. అత్తవారి ఇంటికెళ్ళటం కొత్త. తీరా నేను వస్తానో రానో అని నా భార్య ముందుగా వుత్తరం వ్రాసి పంపింది.

"తద్ది పేరంటాల రావోయి
తయారుగున్నాము రావోయి
కోతి పేరంటాల రావోయి
కోరివున్నామయ్య రావోయి
సారెలు చీరలు తేవోయి
సిరిగజ్జు నీయింట తేవోయి
ముక్క మునుసులన్నీ రావోయి
మోజుతో వండాము రావోయి

# అట్లతద్ది



మురిపముగ రాశాను రావోయి
ముద్దు చెల్లించాలి రావోయి
తప్పిపోయావంటె జాగ్రత్త
తగదు నీకిది ముందు జాగ్రత్త
విధి నీకు నా మాట జాగ్రత్త"

ఆ పుత్తరం చదివాక ఏమి చేయటానికి పాలుపోలేదు. మునియ్య చిన్ననాటి స్నేహితుడు. ప్రాణ మిత్రుడు గదా రహస్యం దాస్తాడని సలహా కొరకు ఆ పుత్తరం చూపించాను. తీరా వాడు ఏమి చేశాడో చూడండి. నాకు తెలియకుండానే పత్రికకు పంపాడు. బుద్ధి గడ్డితిని చూపించాను.

—ఎం. సత్యేంద్రకిరణ్ కుమార్

చెరువు "పొడిచి" చేపలు పట్టి పండగ చేస్తారు. ఆ ఏడాదీ పండగ చేయాలనుకున్నారు.

గూడెం మనుషులు సంకటయ్య వెంట ఆడుకుంటూ పాడుకుంటూ చెరువుపొడవడానికి వెళ్ళింది గూడెం పిల్లాపాపల్తో. ఆడుకుంటూ పాడుకుంటూ వెళ్ళిన వాళ్ళు ఆర్తనాదాలతో పిచ్చి కేకలతో నెత్తుటి ముద్దలై గూడెం చేరారు.

పోశాలుకు పరిస్థితి ఏమీ అర్థంకాలేదు.

ఎవరి నోటవిన్నా ఆర్తనాదాలేగానీ ఎవరూ పరిస్థితి వివరించే స్థితిలో లేరు. ఆ నెత్తుటి శరీరాలు చూచి గుండె వడిచిపోయేలా జలదరించింది పోశాలుకు—

తంతెలు తంతెలుగా వీస్తూంది చలిగాలి:

సూర్యుడు అప్పటికింకా వేడెక్కలేదు. ఆ చలిలో ఆ గాయాలు. నెత్తురు. గూడెం నిండా ఏడ్పులు. పెడబొబ్బలు ఇంతలో కొందరు కలిసి సంకటయ్యను మోసుకొచ్చారు. సంకటయ్య వెనకే ఇద్దరు ముగ్గురిని భుజాలమీద మోసుకువచ్చారు. వాళ్ళు దాదాపు శవాల్లా కనిపించారు పోశాలుకి.

పోశాలుపెడబొబ్బలు పెడుతూ ఎక్కడాలేని సత్తువ తెచ్చుకుని వాళ్ళ దగ్గరికి పరుగెత్తింది. సంకటయ్యని మోసుకొస్తున్న వాళ్ళు ఆమెని చూసి కాస్త దూరంలోనే ఆగిపోయారు. దానికేసి సూదికళ్ళతో గుచ్చి గుచ్చి చూస్తూ నిలబడ్డారు.

"సూడవే కళ్ళారా సూడు. ఇంకేం కుళ్ళ పొడుద్దామని ఇంకేం చూద్దామని" అంటూ ఆవేశంగా దాని మీదకు వచ్చేడు వరదయ్య-

"మహా తల్లి! ఏం చెప్పుకుని నేల మీద పడ్డదో!"

"వాడు కడుపున బడ్డడు; అమ్మమ్మ... కరవు....బీబచ్చం...."

"ఎందుకు ఎందుకీ బతుకు నట్టేట్లో ముంచనా?"

పోశాలుని తలో మాటా అన్నారు.

ఇదంతా తన బిడ్డ మూలంగానే. వాడెక్కడ వున్నా వీళ్ళందరి ముందూ అందరి కళ్ళ ముందూ నిలబెట్టి నిలువునా చీల్చి చేవరని వాడి రక్తంతో తడిపేయాలన్నంత కోపమొచ్చింది దానికి.

కోపంతో వూగిపోయింది. కాలిపోయింది పిచ్చి పట్టినట్లు చెట్లల్లోకి పరిగెత్తసాగింది. దాని వెనకనే పరిగెత్తుకుంటూ వెళ్ళి దాన్ని లాక్కు వచ్చారు కొందరు ఆడవాళ్ళు- లోపలికి తీసుకు వచ్చి గుడిసెలో మంచమ్మీద కూలేశారు- అంత మంది మధ్య ఏవడానికి వీలుపడలేదు పోశాలుకి.

గూడెం మనుషులు కళ్ళు నిప్పులు చెరుగుతున్నాయి. పోశాలుని నరికి కుప్పలు వేయాలన్నంత కోపం వాళ్ళ కళ్ళల్లో— వాళ్ళేం చేసినా అందుకు సిద్ధమై పోయింది పోశాలు. కొడుకునెలాగూ దక్కించుకోలేదు. తనుచచ్చిపోతేగానీ గూడానికి బతుకు లేదనుకుంది. పోశాలు. ఏ క్షణానికైనా చచ్చిపోడానికే సిద్ధమైంది పోశాలు. కొడుకు ఎవరో ద్రోహులతో కలిసి తిరుగుతున్నాడని జాగ్రత్తపడమని గూడెం హెచ్చరించిన రోజే తనకు చావు రాసిపెట్టాడనుకుంది. వాళ్ళతో కలిసి దొంగతనాలు. దోపిళ్ళు. ఇళ్ళు తగులబెట్టడాలు ఖూనీలు చేస్తున్నాడని. వాడికోసం పోలీసులు తెగగాలిస్తున్నారని విన్నప్పుడు చావడానికే సిద్ధమైంది పోశాలు. ఇవ్వాళ వాడే ఇద్దరి ప్రాణాలు తీశాడు. దొర ఎడమకాల్లో వాడి మూలాన్నే తూటా దిగింది. రక్తం నేలపాలైంది. పిల్లల ఉసురుపోసుకున్నాడు.

"దొంగసచ్చినాడు. బస్మమై పోనీ. ఏడైనా చావనీ సచ్చిన పీడ విరగడవును" అంది అంతా గుర్తొచ్చి. కోపంగా ఆవేశంతో అలా అంటున్నప్పుడు ఎండిపోయిన దానికళ్ళల్లో తడిమెరిసింది.

"నీకు తెల్సుగదనే. తెలిసి తెలిసీ నేనే పాపమూ ఎరగనైతిని. సూడు! వాడేమైపోయాడో" వెక్కి వెక్కి కుళ్ళికుళ్ళి ఏడుస్తోంది పోశాలు.

"ఏడ్వకే....ఏడ్వకే" అంటూ వోదారుస్తోంది కనకాలు.

కనకాలు వోదార్చేకొద్దీ పోశాలుకి ఏడుపెక్కువవుతోంది. బిగ్గరగా, ఇంకా బిగ్గరగా ఏడ్వసాగింది.

చుట్టూ మౌనంగా గుమికూడారు గూడెం మనుషులు. అందరి కళ్ళల్లోనూ తడి మెరుస్తోంది. కనకాలు కళ్ళనిండా నీళ్ళు నిండుకున్నాయి.

"ఎందుకే ఏడుస్తావ్? ఎందుకు? వాడు నీ ఒక్కడికే కొడుకు కాదు. గూడేనికంతా కొడుకు. ఒక్కడు కట్టడి దాటిపోయిందంటే దానికి మనదంతా తప్పే. అందరి తప్పుకీశిక్ష నీ వొక్కదానికేనేటి" అని దగ్గరకొచ్చి వోదార్చసాగేడు సంకటయ్య.

సంకటయ్య మాటలు వినేసరికి పోశాలు గుండెల్లోంచి ఏడుపు తెరలు తెరలుగా పొరలుకొచ్చింది- బిగ్గరగా గొంతెత్తింది- అందరి మొఖాల మీదా విషాదం మౌనరూపం దాల్చినట్టుంది. అందరి కళ్ళల్లోనూ మృత్యువు నీడలు కమ్ముకుంటున్నాయి. గుసగుసలైనా లేవు.

ఉన్నట్టుండి చుక్కలా వూడిపడ్డాడు పోశాలు కొడుకు.

# స్వరలహరి

నాటి సభల గాంచి నవ్వేను కవిరాజు
తర్క-పరుల ఎదలు దద్దరిల్ల
నేటి బాల సభల నాటమ్మ తత్తుల్య
మెన వెకిలి నవ్వు మానుము సరి.

*　*　*

జలుబు వదలగొట్టి తల నొప్పి పోగొట్టు
మందులెక్కు-వైన మంద ఫలము
తరుచు జలుబు చేయు తలనొప్పిను పుట్టు
చపల పాపమా పదపమా పదప.

*　*　*

కొత్త మగడు తోడికోడలు నవ్విన
మాట పాత మాట—నేటి రీతి
అతివ నోట దురుసు, అలవాటె. చెలికాని
నగవె కుములజేయు—పగరిరిపగ.

*　*　*

ఇచ్చువానికెప్పుడూ పుచ్చుకొనెడివాడు
కానిపించు లొచ్చు గానుగొన
అనవసరము దానవనిపించు సుదినమ్ము
మనకు వచ్చుటెపుడో సనని దదప

*　*　*

ఒక్క- దేశముననే పెక్కు- ప్రదేశాలు
హక్కు- లిన్నిగలిగి అమరియుండ
ఒక్క- ఇంటిలోనె పెక్కు- వంట్ల మంట
ఎగయ పగలు సెగలు రగలవా ? సరి

*　*　*

వరము లిడెడుదేవి ప్రణయరాజ్ఞిగ మారు
రాజ్ఞి ప్రేయసియగు రక్తి ముక్తి
ప్రేయసియును మారుపెండ్లమౌ వెన్క-ను
కలహకంఠి గాగ గగమగారి

*　*　*

లంచములను వచ్చే రాబడిం గూర్చి
గొప్పవారు చెప్పుకొనెడు తనను
నాతి తెర్విగాంచి నవ్వనా ఏడ్వనా
అని తపించునొకడు. సనిప మరిస

*　*　*

అట్టహాసముగను- ఆర్భాటముగ పిల్ల
పెళ్ళి చేసి చూడు మిల్లు గుల్ల
ఖర్చు జరుగు చాలా వాసి తప్పదు వాదు
దాని దాద నీని దవి దద నిని

*　*　*

పగటి వెలుగే కానబడని చీకటి యిండ్ల
లోని కృత్రిమపు వెలుంగె కోరి
నగవు వెన్నెలకును నరుడు దూరంబాయె
సారిగామ పాద గరిగమపద.

## కీర్తిశేషులు
## పంతుల శ్రీరామశాస్త్రి



## సిద్ధాంతి మల్లికార్జునం

సుప్రసిద్ధ బాల గేయ రచయిత చింతా దీక్షితులుగారి రెండవ అల్లుడు. మంచి అధ్యాపకుడు, రచయిత శ్రీ సిద్ధాంతి మల్లికార్జునం 1984 జూన్‌లో గుండెపోటుతో నెల్లూరులో మరణించారు. ఆయన అనేక కథలు రాసి బహుమతులు పొందారు.

"ఉత్తమఉపాధ్యాయుడు" అవార్డు పొందినధన్యజీవి శ్రీమల్లికార్జునం.

అంతా పక్క-కు తొలగి దారి ఇచ్చా రతనికి.

చాలా మామూలుగా శిలలా తల్లి దగ్గరి కొచ్చి తల్లికేసి చూస్తూ నిలబడ్డాడు.

కళ్ళు చీల్చుకుని అతన్ని గుర్తు పట్ట డానికి ప్రయత్నించింది తల్లి. పోశాలు తల్లి కళ్ళల్లో అనురాగం కన్నీరై జడి జడిగా కురిసింది.

కూర్చోమని సంజ్ఞ చేసింది.

కూర్చున్నాడు. అతని చేతుల్ని తడిమి దగ్గరికి లాక్కుంది. తల్లి చేష్టలకు ఇబ్బంది పడుతున్నాడుకొడుకు. తల్లి చనిపోతుందని పోయే మనుషుల్తో సమాజానికేం అన్నట్టు రాయికిమల్లే కూర్చున్నాడతను. ఒక్క- క్షణం తటిల్లున లేచినిల్చున్నాడు. వెనక్కి- వెళ్ళిపోడానికి సిద్ధమవుతున్నాడు. ఏ క్షణం పోలీసులు వస్తారోనని అతని భయం.

అతను లేచి నిల్చున్నా అతని చేతుల్ని అలాగే పట్టుకుని వుండిపోయింది తల్లి. తల్లి చేతుల్ని బలంగా విడదీసుకోవాలని ప్రయత్నించాడు కొడుకు. ఎక్క-డాలేని సత్తువ తెచ్చుకుని అతని చేతుల్ని బలంగా పట్టుకుంది తల్లి.

"ఎక్క-డికీ వెళ్ళకురా" అని ప్రాధేయ పడుతూంది తల్లి.

ఇక మాట్లాడక తప్పని పరిస్థితి ఏర్ప డింది.

"నన్ను వెళ్ళనీండి. నేను వెళ్ళాల. వెళ్ళకుంటే చాలా నష్టం. నా ఆశయాలు మీకీ జన్మలో అంతుపట్టవు. మీరీ మురికి లోనే ముడుచుకు చావండి.. నన్ను వెళ్ళ నీండి " అంటూ తల్లిని బలంగా అవతలకి నెట్టేసి ముందుకు పరుగెత్తాడు కొడుకు. తన కోసం అతని గ్రూపువాళ్ళు ఎదురు చూస్తుంటారు. ఈ రాత్రి కాగితం మిల్లు దొర నెట్టాగైనా రక్తం కళ్ళచూడాలి.

"ఒరేయ్ ! ఒరేయ్ ! యాడికిరా అట్ట పోతుండావు నిప్పెట్టి పోరా!" అంటూ వాడివెనకే పరుగెత్తింది కనకాలు.

గూడెం మనుషులు పిచ్చివాళ్ళలా ఏమీ అర్థంకాక చూస్తూ నిలబడ్డారు.

పోశాలు చేతుల్లో ముఖం దాచుకుంది. సంకటయ్య దగ్గరికొచ్చి పోశాలు నుదుటి మీద చేతులుపెట్టి. చూపుల్తోనే వోదా ర్చాడు. అతనినోట పలుకు రావడంలేదు. అరవయ్యేళ్ళ బతుకులో ఏనాడూ ఇట్టా జరగడం చూడలేదతను.

పోశాలు కొడుకుని మర్చిపోవడానికి ప్రయత్నిస్తూంది.

"ఈ పాటికి మల్లే పైఏడు పొలాలు బీళ్ళు పెట్టొద్దు రన్నా. సుట్టుపక్క-ల పునాస పంటలు ఎదవేస్తున్నారు. పలుగూ పారా పట్టుకుని ఊళ్ళన్నీ సందడిగా వుంటయి,బూములు దున్నేంద్రా పచ్చదనం చావనీకండ్రా" అంటూ గొణుగుతూంది పోశాలు.

"నువ్వూరుకోవే. ఊరుకోవె.. కంటి నిండా నిద్దరోయే...."అని పోశాలు ముఖం లోకిచూస్తూ బావురుమన్నాడు సంకటయ్య.

పోశాలు ముసలి శరీరం మెల్లమెల్లగా చల్లబడిపోతూంది. దాన్ని బతికించుకునే దోవలేదు. ఏ ఆడబిడ్డయినా ఇంత శిక్ష అనుభగించిందా? పురుగుకన్నా ఈనంగా ఎందుకు దేవరా: మమల్నిట్టా కోప్పడ తుండావ్?" వెక్కి- వెక్కి- ఏడుస్తున్నాడు సంకటయ్య.

ఖాకివాళ్ళు గూడెంలోకి అడుగు పెట్టి న్నాడే తమ బ్రతుకు బుగ్గిపాలైందను కున్నాడు సంకటయ్య. ఇవ్వాల్టి రోజున ముగ్గురి ప్రాణాలు మింగి కాని చల్లబడ లేదు వాళ్ళ కడుపులు.

పోశాలు మగతలోకి వెళ్ళి పోయింది. మళ్ళీ లేవలేదు.

కొడుకు తన శవానికి నిప్పుపెడు తున్నట్లు కలగంటూ దేవర లోగిలిలోకి వెళ్ళిపోయింది- కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ నిల్చుండిపోయింది గూడెం స్తబ్దంగా.